# ప్రీతి

**మల్లిరాజగోపాల్**

ఆఫీసునుండి బైటపడ్డ మోహన్ స్కూటరెక్కి రివ్వుమంటూ ఇంటివైపు దూసుకుపోతున్నాడు. స్కూళ్ళు, ఆఫీసుల్లూ వదిలే టైం కావడంవల్ల రోడ్లన్నీ సందడిగా ఉన్నాయి. స్కూలుపిల్లల రిక్షాలతో, సైకిళ్ళ మీద వెళ్ళే పిల్లలతో ఆఫీసులనుండి తనలాగా ఇంటికి వెళ్ళేవాళ్ళతో రోడ్డు కిక్కిరిసివుంది.

మోహన్ జాగ్రత్తగా ట్రాఫిక్‌ను తప్పించుకుంటూ స్కూటర్ని డ్రైవ్ చేయసాగాడు. ముద్దొస్తున్న ఆ స్కూలుపిల్లల్ని చూస్తుంటే అతని మనసుకు ఆనందం కలగసాగింది. మధురమైన భావనలు అతని మనసును తాకి గిలిగింతలు పెడుతున్నాయి.

అలా మధురోహలతో తేలియాడుతున్న అతనికి 'అంకుల్' అన్న పిలుపు వినబడ్డంతో ఎదురుగా వస్తున్న స్కూలుపిల్లల రిక్షాలోకి చూశాడు. దాంట్లోని పిల్లలు అతనివంక చూస్తూ "అంకుల్ మీ స్కూటర్ లైటు వెలుగుతోంది" అని చెప్పడంతో మోహన్ కంగారుగా స్విచ్‌వంక చూశాడు ఆఫ్ చేద్దామని.

అతని కంగారుచూసి ఆ పిల్లలు "హేయ్. అంకుల్. మన మాట నమ్మేశారోచ్" అంటూ అల్లరిగా కేరింతలు కొడుతూ చేతులూపసాగారు. వారికి ఏదో సాధించినంత ఆనందంగా వుంది.

స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో మోహన్ చిన్నగా నవ్వుకుంటూ 'అల్లరిపిల్లలు' అనుకునే తను కూడా వారికి చేయివూపి ముందుకు సాగాడు.

దారిలో పూలకొట్టు దగ్గర స్కూటరాపి పువ్వులు కొన్నాడు భార్యకి. అతనికి ఎంత త్వరగా భార్య సమక్షంలో వాలిపోదామా అన్నంత ఆత్రుతగా వుంది. మోహన్ ఈ మధ్యభార్యను వదిలి అసలు ఉండలేకపోతున్నాడు. అందులో కొంత స్వార్థం కూడా వుంది.

దారిలో పూలకొట్టు దగ్గర స్కూటరాపి పువ్వులు కొన్నాడు భార్యకి. అతనికి ఎంత త్వరగా భార్య సమక్షంలో వాలిపోదామా అన్నంత ఆత్రుతగా వుంది. మోహన్ ఈ మధ్యభార్యను వదిలి అసలు ఉండలేకపోతున్నాడు

ఆమె ఇప్పుడు మామూలు భార్యకాదు. తన ప్రతిరూపాన్ని మోస్తున్న దేవత. అందుకేనేమో అతనికి భార్యపై మునుపటికంటే అధికంగా ప్రేమ, అనురాగం, ఆప్యాయత కలుగుతున్నాయి. తన కలలపంటని, తన సామర్థ్యానికి చిహ్నాన్ని, తన వంశాంకురాన్ని భార్య తనకు అందించబోతుందన్న ఆలోచనతో మోహన్ భార్యని అసలు వదిలి ఉండలేకపోతున్నాడు.

తమ అనుబంధానికి గుర్తుగా వస్తున్న మూడోమనిషి వల్ల ఆ భార్యాభర్తల బంధం మరింత బలపడింది.

వాకిట్లో స్కూటర్ స్టాండువేసి ఇంట్లోకి నడిచాడు మోహన్. ఈ అలికిడి వినని సుధ వంటపనిలో నిమగ్నమై వుంది. చప్పుడు చెయ్యకుండా పిల్లిలా అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళి వెనకనుండి ఆమెను వాటేసుకున్నాడు మోహన్.

ఈ చర్యకు సుధ ఏమాత్రం కంగారుపడకుండా ఆ స్పర్శ తనకెంతో పరిచయమైనదిగా గ్రహించినట్లుగా చూపులనిండా ప్రేమామృతం నింపుకుని తలతిప్పి భర్తవంక గోముగా చూసి చిరునవ్వు నవ్వింది.

ఆ నవ్వు చూసేసరికి మోహన్ హృదయంలో అలజడిరేగి తమకంగా భార్యపెదవులు అందుకోబోయాడు.

అది గమనించిన సుధ అతడ్ని ఉడికించడానికన్నట్లు ముఖం తిప్పేసుకుంది. దాంతో మోహన్ 'ఏయ్ చిలిపి' అంటూ ఆమెను మరింత గట్టిగా తనకేసి అదుముకున్నాడు.

సుధ భర్త పట్టులో నలిగిపోతూనే అతడ్ని మరింత ఆటపట్టించాలనుకుని "అయ్యగారు అల్లరివేషాలు మాని ముందు స్నానం చేసిరండి" అంది ఊరిస్తున్నట్లుగా.

మోహన్ భార్యను తనకు అభిముఖంగా తిప్పుకుని "ముందు నా ముచ్చట తీరుస్తేనే" అన్నాడు అలిగినట్లుగా.

అది చూసి సుధకు నవ్వాగడంలేదు. 'సిగ్గులేకపోతే సరి. బుజ్జిగాడు చూస్తుంటే ఏంటా చిలిపి కోరికలు?" అంది పకపకా నవ్వుతూ.

ఆ మాటకు ఏదో గుర్తుకొచ్చినట్లుగా మోహన్ కాస్త క్రిందకు వంగి సుధ పొట్టవంక చూస్తూ "చూడరా బుజ్జీ. మీ అమ్మ నన్నెలా బాధలు పెడుతుందో?" అని కంప్లయింట్ చేస్తున్నట్లుగా మాట్లాడేసరికి సుధ అందంగా సిగ్గుపడుతూ భర్త తలపై చిన్నగాకొట్టి "డాడీని ఇకనుండి అల్లరిపనులు చేయనియ్యకమ్మా అని బుజ్జిగాడి ఇందాక నాతో చెప్పాడు" అంటూ ఫక్కున నవ్వింది.

మోహన్ చిన్నగా నవ్వుకుంటూ బాత్‌రూమ్‌కి దారితీశాడు. స్నానం చేసి వచ్చేసరికి టీపాయ్ మీద ప్లేటులో స్వీటుపెట్టి వుంది. అదిచూసి మోహన్ సన్నగా విజిలేసి "శ్రీమతి గారివాళ స్వీటు తయారు చేశారంటే ఏదో స్పెషల్ ఉండేవుండాలి. ఏంటి సంగతి?" అనడిగాడు చిలిపిగా ఆమెవంక చూస్తూ.

ఆ మాటకు సుధ సిగ్గుపడుతూ "ఈ స్పెషల్ మనది కాదండీ. మీ ఫ్రెండ్ వెంకట్రావుది." అంది. "ఓహో అలాగా! ఇంతకీ సంగతేంటి?" అడిగాడు.

"మీ ఫ్రెండ్‌కి మగపిల్లాడంటా" అంది. తింటున్న స్వీటు గొంతుకు అడ్డం పడినట్లయి చిన్నగా దగ్గుతూ "ఇదెలా సంభవం? వాడి భార్యకింకా ఎయిత్ మంత్ కదా! ఒకవేళ ఎయిత్ మంత్‌లోనే డెలివరీ అయ్యిందా?'' కన్నుగొడుతూ అల్లరిగా భార్యనడిగాడు.

సుధ ముద్దుగా కోప్పడుతూ "చెప్పేది పూర్తిగా వినకుండా ఏదిబడితే అది ఊహించేసుకోవడమేనా?" అంది మందలిస్తున్నట్లుగా.

చిరుకోపంతోనున్న భార్యను చూసేసరికి మోహన్‌కి చాలా ముద్దేసుకొచ్చింది. స్నానంచేసి ఇస్త్రీచీర కట్టుకుని తను తెచ్చిన పువ్వులు తల్లో పెట్టుకొని అతని కళ్ళకు మరింత ఆకర్షణీయంగా కనిపించింది.

అందులో ఇందాక ముద్దుముచ్చట కూడా తీరలేదేమో, తడితేలివున్న ఆమె ఎర్రని పెదవులు చూసేసరికి మోహన్ మనసు వశంతప్పి ఆ అధరామృతాన్ని రుచిచూడాలన్న కోరికతో భార్యవంక మత్తుగా, తమకంగా చూస్తూ "ఇలా రా మాట" అని పిలిచాడు. "ఇక్కడే ఉన్నాకదా చెప్పండి" అంది. "అబ్బే దూరం నుండి చెప్పేది కాదు దగ్గరకు రా".

"దగ్గరకొస్తే మీరేం చేస్తారో నాకు తెలుసుగానీ సంగతి చెప్పండి" అంది సుధ. మోహన్ నిరాశపడి "అయితే రావన్నమాట" అన్నాడు నీరసంగా.

భర్త అవస్థ చూస్తుంటే సుధకు తెగ నవ్వొస్తూ వుంది. కానీ ఆ నవ్వు కనిపించకుండా ఓపట్టి "రామరామ మీరు మరీ చిన్నపిల్లలై పోతున్నారే! అల్లరి చేష్టలతోపాటు అల్లరి మాటలు కూడా నేర్చుకుంటున్నారు" అంది చిరుకోపం నటిస్తూ.

మోహన్ చిన్నగా నవ్వుతూ "ఇంతకీ మా వెంకట్రావ్‌గాడికి మగపిల్లాడు ఎలా పుట్టాడో చెప్పావు కాదు" అన్నాడు.

"అదిగో మళ్ళీ" అంటూ గదమాయించినట్లు నటించింది సుధ. "అదేంటి! మగపిల్లాడన్నావ్, ఎలా పుట్టాడంటే కోప్పడతావేంటి? అనేసరికి "మిమ్మల్ని మాట్లాడొద్దన్నానా?" అంది ఆజ్ఞాపిస్తున్నట్టుగా.

"అమ్మో తప్పయిపోయింది" అంటూ నోరు మూసుకుని చూపుడువేలు పెదవులమీద పెట్టుకున్నాడు మోహన్.

భర్త యాక్షన్‌కి నవ్వుకుంటూ 'డెలివరీ అవ్వలేదండి




. కానీ మీ ఫ్రెండ్ ఏ బిడ్డ పుడుతుందోనన్న సస్పెన్స్ భరించలేకపోయాడో ఏంటో వాళ్ళావిడకి స్కానింగ్ చేయిస్తే పుట్టబోయేది మగపిల్లవాడని తేలిందట'' అని అసలు సంగతి కాస్త చెప్పింది సుధ.

''ఐసీ! అదా సంగతి! అన్నట్టు వాళ్ళావిడది నీదీ ఒకే నెలలో అనుకుంటా డెలివరీ టైం'' అనడిగాడు మోహన్.

సుధ అవునన్నట్లుగా తలవూపి ''ఆ చెప్పడం మరిచాను. మా నాన్నగారు ఉత్తరం రాశారు. వచ్చే బుధవారం మంచిదంటూ, నన్ను తీసుకెళ్ళడానికి వస్తామని రాశారు'' అంది బెంగగా.

* * *

ఆ మాట వినేసరికి మోహన్ వదనం మ్లానమయ్యింది. తనని విడిచి భార్య వెళ్ళిపోతుందని తెలుసుకునేసరికి అతన్ని ఒక్కసారిగా నీరసం ఆవహించింది. గత మూడేళ్ళుగా విడిచి ఉండని భార్య ఒక్కసారిగా కొన్ని నెలలు దూరం అవుతుందని తెలిసేసరికి మోహన్‌కి ఏదో వెలితిగా బెంగగా అనిపించింది.

తనలో సగభాగం తనకి దూరమవుతున్న ఊహే అతనికి భరించరానిదిగా వుంది. సుధ పరిస్థితి కూడా అలాగే వుంది. కానీ ఇద్దరికీ తెలుసు. ఆ తాత్కాలిక ఎడబాటు తప్పదని.

వాతావరణం తేలికపర్చడానికన్నట్లు ముందుగా తేరుకున్న సుధ ''మీరు రాగానే మీ ఫ్రెండ్ ఇంటికి రమ్మన్నారు'' అని చెప్పింది.

మోహన్ వెళ్ళేసరికి వెంకట్రావ్ ఇల్లు సందడిగా ఉంది. వెయ్యి కేండిల్ బల్బులా వెలిగిపోతున్న ముఖంతో ఎదురొచ్చిన వెంకట్రావ్ మోహన్ చేతినందుకుని లోనికి ఆహ్వానించాడు.

మోహన్ స్నేహితుడికి మనస్ఫూర్తిగా అభినందనలు చెప్పాడు. వెంకట్రావు థాంక్స్ చెపుతూ భార్యను స్వీట్స్ పట్టుకురమ్మని కేకేశాడు.

అంతవరకు ఎవరితోనో ఆనందంగా నవ్వుతూ మాట్లాడుతున్న వెంకట్రావు భార్య లేచి స్వీట్స్ తెచ్చి మోహన్‌కి అందించింది.

మోహన్ ఆమెవంక ఆప్యాయంగా చూస్తూ ''ఏమ్మా త్వరలో నాకు మేనల్లుడ్ని ఇవ్వబోతున్నావన్న మాట'' అన్నాడు మాటల్లో అభిమానాన్ని కురిపిస్తూ. ఆమె సిగ్గుపడుతూ లోపలికి వెళ్ళిపోయింది.

స్నేహితులిద్దరూ కబుర్లలో పడ్డారు. మోహన్ స్నేహితుడిని 'అసలు స్కానింగ్ చేయించాలన్న ఐడియా నీకెందుకొచ్చిందిరా?' అనడిగాడు.

''ఏముందిరా ఫస్ట్‌టైం కదా! అందులో మగపిల్లవాడు పుడితే బాగుండును అన్న కోరిక మా ఇద్దరికీ బలంగా వుంది. కానీ ఏ బిడ్డ పుడుతుందో ఏంటో? నెలనిండేకొద్దీ రోజూ ఇదే ఆలోచన. ఇక ఆ సస్పెన్స్ భరించడం మావల్లకాక స్కానింగ్ చేయించి తెలుసుకోవాలనుకున్నాం. అదృష్టంకొద్దీ మగపిల్లాడే పుడతాడని తేలింది'' అన్నాడు వెంకట్రావు.

''ఒరేయ్ ఒకవేళ ఆడపిల్ల పుట్టబోతుందని తెలిస్తే ఏం చేద్దువురా!'' వేళాకోళం ఆడాడు మోహన్.

వెంకట్రావు ఆలోచించకుండానే ''అప్పుడు మా ముఖాలు మాడిపోయిన బల్బుల్లా పెట్టుకొచ్చేవాళ్ళం'' అనడంతో స్నేహితులిద్దరూ గట్టిగా నవ్వుకున్నారు.

మోహన్ అక్కడినుండి వచ్చేస్తుంటే వెంకట్రావ్ ''ఒరే చెల్లెమ్మకు కూడా స్కానింగ్ చేయించి ఏ బిడ్డో తెలుసుకోకూడదూ!'' అని సలహా ఇచ్చాడు. మోహన్ చిన్నగా నవ్వుతూ ''ఆలోచిస్తాను'' అని చెప్పాడు.

రాత్రి భోజనాల దగ్గర ఈ విషయం భార్యకు చెపితే ''మీ ఇష్టం'' అందామె. ''అయితే రేపు సాయంత్రం ఆఫీసునుండి త్వరగా వచ్చేస్తాను, రడీగావుండు'' అన్నాడు.

భోజనాలు అయిన తర్వాత సుధ వంటిల్లు సర్దుతుంటే ఈలోగా బెడ్‌రూమ్ చేరిన మోహన్ పక్కనేవున్న నవల చదవడంలో మునిగిపోయాడు.

సుధ రాక గమనించి కూడా పుస్తకం వదల్లేదు. భార్యేదో చెప్పబోతే "అబ్బ ఉండు సుధా! ఇందులో సస్పెన్స్ అదిరిపోతోంది. ఇది పూర్తయ్యేవరకు నన్ను డిస్టర్బ్ చేయకు" అన్నాడు.

సుధకు ఉక్రోషం తన్నుకొచ్చింది. ఎప్పుడెప్పుడు బెడ్‌రూమ్ చేరిపోదామా, భర్త గుండెలమీద తలపెట్టుకుని తియ్యటి కబుర్లు చెప్పుకుందామా అన్న సంతోషంతో ఆత్రంగా, గబగబా పని చెముల్చుకుని వస్తే భర్త తనని అలక్ష్యం చేయడంతో ఆమె తట్టుకోలేక భర్త చేతిలో పుస్తకం లాక్కుని అందులో సస్పెన్స్ కాస్తా విడమర్చి చెప్పేసింది.

మోహన్ చిరాగ్గా ఆమె చేతిలో పుస్తకం లాక్కుని తిరిగి చదవనారంభించాడు. కానీ అతనికి ఆ పుస్తకంమీద ఇంట్రస్ట్ పచ్చిపోయింది. సస్పెన్స్ ముందే తెలిసిపోవడంవల్ల అతనికా పుస్తకం చదవబుద్ధి కాక పక్కన పడేశాడు.

సుధ అల్లరిగా నవ్వుతూ "అబ్బాయిగారి ఘనయ్యిందా! లేకపోతే నేను పక్కనున్నానన్న సంగతి పట్టించుకోకుండా ఆ పుస్తకం చదువుతారా! అందుకే కావాలనే ఆ సస్పెన్స్ చెప్పేశాను" అంది.

మోహన్ కూడా నవ్వుతూ సుధ ముక్కు పట్టుకుని ఆడిస్తూ ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు. అతనికి ఏదో స్ఫురించి "సుధా!" అని భార్యను పిలిచాడు. ఏంటన్నట్లుగా భర్త ముఖంలోకి చూసింది సుధ.

"రేపు మనం స్కానింగ్ సెంటర్‌కి వెళ్ళడంలేదు. నీకు స్కానింగ్ చేయించకూడదను కుంటున్నాను" అన్నాడు.

సుధ ఆశ్చర్యపడుతూ "అదేం" అంది.

"ఎప్పుడో జరగబోయేది ముందుగా తెలుసుకోవడం వల్ల థ్రిల్ కలగొచ్చుగానీ అది నిజమైన థ్రిల్ కాదు. సస్పెన్స్ నవల్లో సస్పెన్స్ ముందుగా తెలిసిపోతే మిగతాది ఎలా చప్పగా ఉంటుందో ఇదీ అలాగే ఉంటుంది"

"ఏ బిడ్డ పుడుతుందోనని అనుక్షణం ఆలోచిస్తూ సస్పెన్స్ భరించడంవల్ల ఎంతో ఆనందం, మజా వుంది" అని చెపుతూ తను ఊహిస్తున్నది దృశ్యంలా భార్యకు వివరించసాగాడు మోహన్.

"నీకు డెలివరీ రోజున నువ్వు గదిలోవుండి నొప్పులు పడుతుంటావ్. నేను నీ బాధ చూడలేక టెన్షన్‌తో గదిబైట అటూఇటూ పచార్లు చేస్తుంటాను. ఓ ప్రక్క ఏ బిడ్డ పుడుతుందోనన్న ఆత్రుత, మరో ప్రక్క నీకెలా ఉంటుందోనన్న బెంగ.

ఇవన్నీ కలగాపులగంగా నన్ను అశాంతికి గురిచేస్తుంటే ఇంతలో గదిలోనుండి పసిబిడ్డ ఏడ్పు వినిపిస్తుంది. అప్పుడు నేను పుట్టింది ఏ బిడ్డా? ఆడా? మగా? అన్న అనుమానంతో బైట సస్పెన్స్ తెలుసుకోడానికి ఎదురు చూస్తుంటాను.

అప్పుడు గదిలోనుండి బైటకొచ్చిన వ్యక్తి నన్నుచూసి ఏ బిడ్డో చెపుతుంది.



రోజా

"నీ అందాలు చూసీ చూసీ... ఏదోరోజు పిచ్చెక్కిపోతుందేమో రోజా"

"నేనూ ఆ రోజు కోసమే చూస్తున్నాను రాజా"

"??!!"


—బి.కామేశ్వరరావు (రామచంద్రాపురం)

అదిగో అప్పుడు కలిగేదే అసలైన థ్రిల్! అప్పుడు అనుభవించేదే నిజమైన థ్రిల్! మనకు అటువంటి థ్రిల్లే కావాలి. అందుకే నీకు స్కానింగ్ చేయించను" అని చెప్పాడు మోహన్.

తన్మయత్వంతో భర్త చెపుతున్న మాటలు వింటున్న సుధ భర్త చెప్పింది తనకు కూడా నచ్చడంతో అంతవరకు అతని గుండెలపై తల పెట్టుకొని భర్త ఛాతీమీద వేళ్ళతో కాదు ఆడుకుంటున్నదల్లా ఆరాధనగా, ప్రేమగా భర్తవంక చూస్తూ అందమైన తన పెదవులు అందుకోమన్నట్లుగా చాచింది.

సాయంత్రం నుండి తనకు అందకుండా ఊరిస్తున్న సుఖం అందుబాటులోకొచ్చేసరికి మరిక ఆలస్యం చేయకుండా వాటినందుకుంటూ లైటు ఆర్పేశాడు మోహన్.

*



ఇది ఇంటర్నేషనల్ కాల్. నిర్దిష్టమైన ధరలు వర్తిస్తాయి వరల్డ్ ఫోన్ యు.ఎస్.ఎ.